

చెల్లెమ్మ..గుర్తుంచుకో..! బంజారాహిల్స్: ఇందిరానగర్‌లో ఎన్నికల ప్రచారంలో మహిళలను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్



ఖైరతాబాద్: ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

# కండ్ల ముందే..కనిపిస్తున్న అభివృద్ధి

- టీటీడీలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- కాంగ్రెస్, బీజేపీలు రెండోస్థానానికి పరిమితం
- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే దానం నాగేందర్
- మంగళ హారతులు, పూలవర్షంతో స్వాగతం



కారుగుర్తుకు ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న దానం

బంజారాహిల్స్/ ఖైరతాబాద్/హిమాయత్‌నగర్, అక్టోబర్ 30 : శాసనసభ ఎన్నికల్లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు. సోమవారం ఖైరతాబాద్ డివిజన్‌లోని ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్, లక్ష్మీనగర్, జాగిర్దార్‌బాడా, పూసలబస్తీ, నెహ్రూనగర్, మహాభారత్‌నగర్, బీజేఆర్‌నగర్, మారుతీనగర్‌లో ఎమ్మెల్యే దానం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి మ్యానిఫెస్టోలను ఓటర్లకు అందజేశారు. పదేండ్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న రామ్మూర్తి, బీఆర్‌ఎస్ నాయకులు మహేశ్ యాదవ్, సురేందర్, రాజు పాల్గొన్నారు.

**ఖైరతాబాద్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. హిమాయత్‌నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు ఎన్నికల ప్రచారంను ప్రారంభించారు.స్థానికులు మంగళ హారతి ఇచ్చి దారి పొడువునా పూలవర్షం కురిపించి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, వేంకటేశ్వరస్వామి ఆశీర్వాదంతో తాను మరోసారి ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్‌కార్డుతో పాటు రూ.400లకే వంటగ్యాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి సుతారి,యతిరాజు, అశోక్‌కుమార్, రమేష్‌యాదవ్, పి.ప్రభాకర్‌గౌడ్, ఆర్. రాజేందర్ కుమార్, నందు,ఎన్.రాజేంద్రప్రసాద్, గణేష్, మాధవి, పట్నం అరుణ, శ్రీకాంత్, శ్రీనాథ్, కళ, మన్సూర్,అశ్విన్, యాస్మిన్,హజార్,సత్యనారాయణ పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

తెలంగాణలో అధికారంలోకి వస్తామని కలలు కంటున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు టికెట్స్ కేటాయింపులోనే నీరసించిపోయాయని, నామినేషన్లు వేయకముందే సగంమంది నాయకులు పార్టీని వీడుతున్నారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్, గౌతమ్‌నగర్, వినాయక్‌నగర్, దుర్గాభవానీగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, నాయకులు మామిడి నర్సింగరావు, బోజిరెడ్డి, కిరణ్. సునీల్.విష్ణునాయక్. శంకర్. నర్సింహ. ఎల్లయ్య, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



ఫిలింనగర్‌లోని దుర్గాభవానీనగర్ బస్తీలోని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తదితరులు



ఆశీర్వదించు తల్లి: వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే దానం

## ఎంఎస్‌మక్తాలో దానం ప్రచారం



ఎంఎస్‌మక్తాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దానం

ఖైరతాబాద్, అక్టోబర్ 30 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమవారం రాత్రి సోమాజిగూడ డివిజన్‌లోని ఎంఎస్‌మక్తాలో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి మ్యానిఫెస్టోను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీలు కళ్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నాయని, వారి మాటలను నమ్మవద్దన్నారు. మైనార్టీల సంక్షేమానికి పాటుపడింది కేవలం తెలంగాణ ప్రభుత్వమేనని, అనేక సంక్షేమ పథకాలు వారికి కోసం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్కే అహ్మద్, ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, వనం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ



స్వాగతం: మంగళ హారతి ఇచ్చి దానంకు స్వాగతం పలుకుతున్న మహిళలు




హిమాయత్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

